# అపోస్తలులు యూదులా? లేక క్రైస్తవులా?

సర్వలోక రక్షకుడైన యషువ మెస్సీయ నందు ప్రియ విశ్వాసులారా! నేడు అనేకమంది విశ్వాసులు అనుదినం వాక్యం చదువుచూఉన్నా, వింటూఉన్నా యూదులుఎవరో క్రైస్తవులుఎవరో తెలియని పరిస్థితిలోఉన్నారు. సత్యవాక్య మర్మములను వివరించెటప్పుడు అనేకమంది అది ఇశ్రాయేలీయులకే/యూదులకే గాని అది క్రైస్తవులకుకాదు అని అంటున్నారు. క్రైస్తవులు అనే పదం అసలు ఆది ప్రతులలో లేదు. ఎందువలన అనగా క్రీస్తు అనేపదం 16వ శతాబ్ధమునకు ముందు లేదు అది 17వ శతాబ్ధమునకు తరువాత యేసుక్రీస్తు, యెహోవా అనునవి చేర్చబడినవి దీనికి చారిత్రక ఆధారములుకలవు. క్రైస్తవలోకమంతా యేసుక్రీస్తు అను పిలుచుచున్న రక్షకుని అసలుపేరు **యషువ మెస్సీయ.** ఈ మెస్సీయయే యూదుడైనప్పుడు ఆయన రక్తంలో కడుగబడిన ప్రతిఒక్కరు యూదులుగానే పిలువబడతారుగాని క్రైస్తవులుగా కాదు. క్రీస్తు అనే పదం క్రిస్టోస్ అనే గ్రీకు దేవత యొక్క నామము. దీని నుండే క్రీస్తు అనే పదము వచ్చిందిగాని అది నిజమైన రక్షకుని నామముకాదు. ఆయన యూదుడు గనుక యూదులకు సంబంధించిన నామమునే కలిగియున్నాడు గాని గ్రీకు నామమును కలిగిలేడు. ఆయన అసలుపేరైన మెస్సీయా (దాని 9:25) కు "క్రీస్తు అనబడిన" అనే తప్పుడు పదమును మెస్సీయకు ముందు చేర్చారు (యోహాను 4:25).

మెస్సీయ యూదా గోత్రమునకు సంబంధించిన యోసేపునకు ప్రధానము చేయబడిన మరియకు పుట్టెను(హెబ్రీ7:14). అందువలన సమరయస్త్రీ యూదుడవైన నీవు అని మెస్సీయను అంటున్నది(యోహాను4:9). అందువలననే రక్షణ యూదులలోనుండియే కలుగుచున్నది(యోహాను 4:22) అని వాక్యం వ్రాయబడి యున్నది. మనలను సృజించిన మెస్సీయే యూదుడైనప్పుడు ఆయనను అనుసరించిన అపోస్తలులు, ఆయనను సేవించుచూ తండ్రి అని పిలుస్తూ ఉన్న ఆయన పిల్లలమైన మనమందరము యూదులమే గాని క్రైస్తవులముకాము. క్రైస్తవులు అనగా క్రిస్టోస్ అనే గ్రీకు దేవతారాధనను అనుసరించువారు అనిఅర్ధము. లోకరక్షకుడైన మెస్సీయ యూదుడు గనుక విశ్రాంతిదినము, పండుగలు, పాత నిబంధన గ్రంథము అన్ని ఆయనవే. తరువాత ఆయన ఏర్పరచుకొన్న శిష్యులు అందరు యూదులే గాని క్రైస్తవులు కాదు వాళ్ళ అందరు గలిలయ ప్రాంతమునకు సంబంధించిన యూదులు అందువలనే వాళ్ళు తమ సువార్త పత్రికలను అన్నింటిని హెబ్రీ బాషలోనే వ్రాసియున్నారు. అందువలనే అనేకమయిన హెబ్రీ పదములు సువార్త పత్రికలలో కనిపిస్తాయి. గ్రీకు బాషలో వ్రాసిరి అనేవాదన నిజముకాదు. తలితాకుమీ మార్కు 5:41, ఎప్ఫతా మార్కు 7:34, షెకెలు మత్తయి

17:27, ఏలీ ఏలీ లామా సబక్తానీ మత్తయి 27:46, గొల్గోతా యోహాను 19:17, గబ్బతా యోహాను 19:13, రబ్బూనీ యోహాను 20:16.

ఇలాఅనేకపదములు మనకు నూతననిబంధనగ్రంథమునందు కనిపిస్తాయి. క్రొత్తనిబంధనలో అనేకమయిన పత్రికలను వ్రాసిన అపొస్తలుడైన సౌలు ఒక యూదుడు అ॥కార్య. 21:39. మెస్సీయగారి వెంబడి తిరిగిన శిష్యుడైన పేతురు యూదుడు అ॥కార్య. 10:26-28, గలతీ 2:14-16. గనుక అపోస్తలులు అకుల ప్రిస్కిల్ల యూదులే అ॥కార్య. 18:1, అపొల్లో యూదుడు అ॥కార్య. 18:24 అందరు యూదులే అందువలనే వాళ్ళు విశ్రాంతిదినమును ఆచరించినారు, పండుగలను ఆచరించినారు, యషువ మెస్సీయ నామమును ప్రకటించినారు. నేడున్న క్రైస్తవ్యమునకును అపోస్తలులు ప్రకటించిన విశ్వాసమునకును ఏమి సంబంధములేదు. నేటి క్రైస్తవమతము పూర్తిగా వాక్యసంబంధము లేనిది. నేటి పద్దతులు అన్ని రోమా పోపులు ప్రవేశపెట్టినవేగాని వాక్యసంబంధమైనవి కావు. అందువలన మనము అనుసరించాలసినవి మెస్సీయగారి బోధలను, ఆయన శిష్యుల బోధలనుగాని పరిశుద్ధగ్రంథమునకు సంబంధములేని క్రైస్తవసంస్థల బోధలనుకాదు. మనము ఇశ్రాయేలీయులతోను/యూదులతోను వారి లేఖనమునందుగల ఆజ్ఞల క్రమముతోను అంటుకట్టబడియున్నాము గాని గ్రీకుల, రోమీయుల క్రైస్తవఆచారములతోకాదు (రోమా 11:17-24) మనము యూదుల కాండము నుండి చిగురించుచున్నాము. ఈ లేఖనములన్ని మొదట యూదుల పరము చేయబడినవి (రోమా 3:2) అయినప్పటికీ మనము యూదులమే (రోమా 2:28,29) గాని క్రైస్తవులంకాము. క్రైస్తవులు పరిశుద్ధగ్రంథమును చేతపట్టుకొన్నారు గాని దానిలోని సత్యమును గ్రహించడం లేదు. క్రైస్తవులంటే బైబిల్‌పట్టుకున్న అన్యులేగాని వాక్యసంబంధులుకాదని (యోహాను8:43,44) అని తెలియుచున్నది. వీళ్ళు యూదులచెంగు పట్టుకున్నపుడే వాళ్ళకు రక్షణ (జెకర్యా 8:23). యూదుడైన రక్షకుడు మెస్సీయా మరియు యూదులైన అపోస్తలులు అనిసరించిన విశ్రాంతిదినము మార్గమును, పండుగల నియామక కాలములను మనము కూడా అనుసరించాలని ముందుగా మనకు మాదిరి చూపించినారు 1పేతురు 2:21. అపోస్తలులు కూడా మెస్సీయా యొక్క అడుగుజాడలను అనుసరించి మనలను కూడా అనుసరించమని చెప్పినారు 1కొరింథి 11:1. గనుక మీరు మెస్సీయను నమ్మిన యూదులుగా పిలువబడతారా? లేక అన్యక్రైస్తవులుగా పిలువబడతారా? మీరే నిర్ణయించుకోండి.

**వివరములకు వ్రాయండి సంప్రదించండి :**

# A.O.T.L.E

**మలికిపురం - 533 253,** ఫోన్ : 08862-227613, సెల్ : 9908831613